


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 387 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 6 ఏప్రిల్ 2025 | వెల : 4/-


# ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం



- తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారు
- కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారు
- ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారింది

**హైదరాబాద్**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు తమదే అని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని చెప్పారు. ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో - మిగతా3లో

# తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా

- మావోయిస్టులకు అమిత్ షా సవాల్
- వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు.
- ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది
- మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం"



# విస్తరణ... ఇంకా ఉంది



- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా
- డైలీ సిరియల్ లా మంత్రివర్గ విస్తరణ
- కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు
- ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో తెరపైకి ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు
- మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం

**హైదరాబాద్**

ఈసారి కచ్చితంగా జరుగుతుంది అనుకున్న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా పడిపోయింది.. డైలీ సిరియల్ లా వ్యవహారంనడుస్తోవది. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు తెరపైకి వచ్చాయి. మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మారింది. దీంతో, కొత్త జాబితా కోసం పార్టీ నేతలు మళ్లీ కసరత్తు ప్రారంభించారు, మరో ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.రాష్ట్ర కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా నలుగురిని ఎంపిక చేసేందుకు గత నెలలో ఢిల్లీ(లో నిర్ణయం జరిగింది. ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో సమావేశంలో కూడా విస్తరణ గురించి సూచనలు ఇచ్చారు. కానీ, రాహుల్ గాంధీ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడికి మరోసారి అవకాశం ఇవ్వడం ఎందుకని రాహుల్ ఆరా తీశారు. అయితే, రాజగోపాల్‌కు పార్టీలో చేరినప్పుడే మంత్రి పదవి హామీ ఇచ్చామని నేతలు వివరించినప్పటికీ, తుది నిర్ణయం కోసం వేచి చూడాలని రాహుల్ సూచించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, - మిగతా3లో

# హెచ్‌సీయూ విషయంలో అబద్ధపు ప్రచారాలు

- బాధ్యులపై కేసులు నమోదు చేయండి
- పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్**

యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డో(బ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల - మిగతా3లో




# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త..







**కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు**

**రాజేంద్రనగర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి,సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆరాంఘర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ సర్కిల్ జయరామ్ జై భీమ్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి,లు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమర యోధులు,సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువతఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీ యమన్నారు. సమాజంలో అణగారినవర్గాల సంక్షేమ కోసం అలు పెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ శ్రీరామ్ జై భీమ్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు సూర్యం దాసరి రమేష్,జీవన్ దాస్, పలుగు చెరువు మహేష్, పోతురాజు యాదయ్య, మంగళారం శ్రీనివాస్, ధనుంజయ, సదాలక్ష్మి, డేవిడ్, నర్సింగ్ రావు, పచ్చా శ్రీనివాస్, మ్యాడం రామేశ్వరరావు, వై.శ్రీధర్,పంబాల రాజు, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

**-బుద్వేల్ చౌరస్తాలో..**

కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని బుద్వేల్ చౌరస్తాలో అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కోరని బాల్ రాజ్, కోరని ప్రసాద్, కోరని సదానందం,కోరని దయానంద్,పోతురాజు యాదయ్య,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గం తాహశీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించిన అంతర్గాం తహ శీల్దార్ తూమూ రవీందర్ పటేల్

**పెద్దపల్లి,ఏప్రిల్05(సూర్యరేఖ)** అంతర్గం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తహసిల్దార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అతని సేవలను,అతని ఆశయాలను మనం కొనసాగించినప్పుడే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని అప్పుడే అతనికి అసలైన నివాళులు అర్పించినట్టని తహసిల్దార్ రవీందర్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహీశీల్దార్ సతీష్ రావు,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముస్త్యాల గ్రామం లో భారత స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్117వ జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**



**రామగిరి మండలం ఏప్రిల్ 5(సూర్య రేఖ)** రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో జగ్జీవన్ రామ్ 118జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ..దళిత నాయకునిగా కేంద్రంలో ఉన్నత పదవులు నిర్వీరామంగా అలంకరించిన మహోన్నత వ్యక్తిత్వం బాబు జగ్జీవన్ రామ్ గారికే సాధ్యంఅమె అన్నారు.118 వ పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ముస్త్యాలలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ. భారత ఉప ప్రధానిగా పూజ్య బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శవంతమైన సంస్కరణలు తీసుకువచ్చారని అంటరాని తనానికి సమానత్వం కల్పించడం కోసం అహర్నిశలు పనిచేశారని, భారతదేశ పార్లమెంటుకు అత్యధిక సార్లు నిర్విరామంగా విజయం సాధించినతొలి అభ్యర్థిగా మహనీయులు జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోతారని ఆయన చేసిన నాటి సంస్కరణలే నేటి భావి భారత తరానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని ఆమె కొనియాడారు.

## పేదలకు సన్న బియ్యం ఘనత కాంగ్రెస్ పార్టీదే

**పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణరావు**

**పెద్దపల్లి,ఏప్రిల్05(సూర్య రేఖ)** పేద ప్రజలకు సన్న బియ్యం అందించే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.శనివారం కాళహస్యంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సన్న బియ్యంతో వంటలు వండి లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా పేద కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శనీయం..

**జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. రవికుమార్**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని,దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. రవికుమార్ అన్నారు.మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం సర్కిల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ మాట్లాడుతూ.దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన ఆయన, అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు,దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా,ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ గురించి నేటి తరం పిల్లలు తెలుసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం,దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కమిషనర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు,బిల్ కలెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి,పేకాటరాయుళ్లను పట్టుకున్న వన్ టౌన్ సీఐ దేవయ్య



**బెల్లంపల్లి,ఏప్రిల్05(సూర్యరేఖ)** అశోక్ నగర్,బెల్లంపల్లిలో ముక్కెర. వెంకటేష్ అను వ్యక్తి ఇంటి వద్ద పేకాట అడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్- ఇన్స్పెక్టర్ ఎస్ హెచ్ ఓ దేవయ్య తన పోలీస్ స్టేషన్ సిబ్బందితో అక్కడకి వెళ్ళి ఇంటి నందు పేకాట ఆడుతున్న బెల్లంపల్లి కి చెందిన 1.ముక్కెర వెంకటేష్, 2.జంగం క్రాంతి కుమార్,3.గొడుగు రమేష్,4. తొగరి సురేష్, 5. యాదగిరి మహేష్, 6. బాకం సుమన్, 7. గజ్జల స్వామి, 8. ఎరుకల శ్రీనివాస్, 9. సుందురీ మల్లాద్రి అను తొమ్మిది మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 52.పేకా ముక్కలు, నగదు రూ.లు. 12550/- మొబైల్ ఫోన్ లు -7 బైక్- 5 స్వాదిన పర్చుకొని వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకొనుటకై పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు నమోదు చేశామని ఎస్ హెచ్ ఓ దేవయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా

**ఛత్తీస్‌గఢ్:** దంతేవాడ జిల్లాలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పర్యటించారు. దంతేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పాండుం ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందానని.. వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు. బస్తర్ గొప్ప గిరిజన సంస్కృతిని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అమిత్ షా అన్నారు. ఇదే వేదికపై నుంచి మావోయిస్టులకు ఆయన గట్టి సవాలు విసిరారు. బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు అమిత్‌షా పిలుపునిచ్చారు. మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం" అని అమిత్ షా ప్రకటించారు. బస్తర్ పాండుంకు అంతర్జాతీయ హెూదా ఇవ్వడానికి బీజేపీ ప్రభుత్వం ప్రపంచం నలుమూలల నుంచి రాయబారులను బస్తర్‌కు తీసుకువస్తుందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

# బొగ్గు పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

**సింగరేణి గని కార్మిక సంఘం**

**బెల్లంపల్లి,ఏప్రిల్05(సూర్యరేఖ)** దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉంది.ఈ సంక్షోభాన్ని కార్మికులపై,వేయడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనేక కార్మిక వ్యతిరేక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది.ఈ పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమల మూసివేత వాటాల విక్రాయం, స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చి పెట్టడం లాంటి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ విధానాలన్నీ ప్రజల కోసమేనని బుకాయిస్తూ దీనినేఅభివృద్ధిగా చెప్పుకుంటున్నది.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ఈ విధానాలను సింగరేణి గని కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు లాభాలలో నడుస్తున్న కీలక రంగమైన బొగ్గు పరిశ్రమను 100% విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరవడాన్ని ఆమోదించడం దుర్మార్గమైన చర్య.గత యూపీఏ ప్రభుత్వం 243 బొగ్గు బ్లాకులను క్యాప్టివ్ మైన్స్ గా వేలం ద్వారా బడ పెట్టుబడి దారి కంపెనీలకు అప్పగించినప్పుడు నీతులు వల్లించిన ఎన్డిఏ నేడు ఏకంగా నూటికి నూరు శాతం బొగ్గు రంగాన్ని విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు తెగ నమ్మి కుట్రకు పాల్పడుతున్నది.కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ కార్మిక సంక్షేమానికే ఇదంతా చేస్తున్నామని భూకాయిస్తు న్నది.మరొకవైపు సింగరేణిలో కాంట్రాక్టు కరణ అమలు జరుగుతున్నది.ఇప్పటికే 60 శాతం పైగా




సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు సింగరేణి పనులు చేస్తున్నారనేది వాస్తవం. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇలాంటి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే ఏకైక మార్గమని సింగరేణి గణి కార్మిక సంఘం పిలుపునిస్తున్నది.సింగరేణిలో నేడు ఏర్పడిన సమస్యలన్నీ దేశంలో అడ్డు,అదుపు లేకుండా సాగుతున్న కేంద్ర నిరుకుశత్వం ఫలితమే. అధికారాలన్నీ కేంద్రం చేతిలో ఉన్న నిరుకుశ వ్యవస్థ ఫలితమే.కేంద్రం అధికారాలన్నిటిని తన చేతిలో కేంద్రీకరింప చేసుకొని రాష్ట్రాల అధికారాలను నామమాత్రంగా మార్చే స్తున్నాది.ఆ విధంగా సంక్రమించిన అధికారాలను కార్మికులను దోచి విదేశీ సామ్రాజ వాదా పెట్టుబడిదారులకు, దేశంలోని బడ పెట్టుబడుదారులకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నది.ఇది కార్మిక వర్గ వ్యతిరేక చర్య గాక ఆయా రాష్ట్రాల ప్రజల జాతీయ ప్రయోజన లకు గొడ్డలి పెట్టు లాంటిది. కేంద్ర నిరుంకుశ అధికారాలను రద్దుచేసి,ఆయా రాష్ట్రాల వనరులపై సంపూర్ణ యజమాన్యం, అధికారం ఆ రాష్ట్రాలకి ఉండాలని కార్మిక వర్గం డిమాండ్ చేయాలి.కేంద్ర నేర్పుషతత్వం నుండి జాతీయ ప్రయోజనాల రక్షణ కొరకు సాగే ప్రజల ఉద్యమానికి కార్మిక వర్గ నాయకత్వం వహించాలి. తమ సమస్యలపై పోరాడుతున్న సింగరేణి కార్మికులు మొత్తం ప్రజల ఈ డిమాండ్లను బలపరిచి దానిని సాధించడం కొరకు పోరాడాలి. ఈ పోరాటంలో భాగంగా రాష్ట్రాల స్థాయిలోని పాలకవర్గాలు అనుసరించే కార్మిక వ్యతిరేక,ప్రజా వ్యతిరేక విధానాలను కూడా వ్యతిరేకించి పోరాడాలి.సింగరేణి ప్రభుత్వంగా బొగ్గు పరిశ్రమల సంస్థ.ఇందులో తెలంగాణ ప్రభుత్వానికి 51% శాతం, కేంద్ర ప్రభుత్వానికి 49% శాతం ఈక్విటీ వాట ఉంది,అయితే కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో సింగరేణి ఏరియాలో ఉన్న శ్రవణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను చేర్చాలి మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్(ఎంఎండిఆర్) చట్టంలో ఉన్న సెక్షన్ 11 ఏ/17 (2) ప్రకారం గనిని వేలం వేస్తే గనుల జాబితా నుంచి తొలగించాలి.సింగరేణి ఏరియాలో ఉన్న ఈ గనిని సింగరేణికి కేటాయించాలి అదేవిధంగా గోదావరి లోయ ప్రాంతంలోని బొగ్గు నిల్వల క్షేత్రంగా సింగరేణి గుర్తించిన ప్రాంతంలో ఉన్న గనులను కూడా ఇదే చట్ట ప్రకారం సింగరేణికి,కేటాయించాలని సింగరేణి గని కార్మిక సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.అనిఅంబాల మహేందర్ రాష్ట్ర సింగరేణి గని కార్మిక సంఘం నాయకులు ఎస్ జికేఎస్ తెలిపారు.

## మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి

**బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్ట**



**పెద్దపల్లి,ఏప్రిల్05(సూర్యరేఖ)** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని,29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా,1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు.1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని,స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని,ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని,రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని,1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని,అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మనమంతా స్పూర్తి పొంది మంచి సమాజం రూపొందించే దిశలో ప్రయాణం సాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్,టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు బోంకూరి శంకర్,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్,ఎస్సీ,బీసీ,ఎస్టీ సంఘ,వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పిచ్చి మొక్కలు తొలగింపు

**మందమర్రి,ఏప్రిల్05(సూర్యరేఖ)** ముళ్ళ కంపలతో,ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన పిచ్చి మొక్కలతో,చెత్తాచెదారంతో నిండిపోయిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎమ్మెల్యే అదేశాను సారం చదును పనులను చేపట్టారు.పట్టణంలోని పాలచెట్టు సమీపంలో నూతనంగా నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ల పరిసరాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం దగ్గర ఉండి ట్రాక్టర్ తో చదును పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్ కుమార్,ఓరగంటి సురేందర్ తదితరులు పాల్గొని చదును పనులని దగ్గర ఉండి చేపించారు.ఇటీవల డబుల్ బెడ్ రూమ్ లో పర్యటనకు విచ్చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసిన లబ్దిదారులు విద్యుత్తు,త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు,



సౌకర్యాలు కల్పించాలని,అలాగే చెత్తాచెదారం తొలగించాలని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారుల ను ఆదేశించారు. అందులో భాగంగానే పట్టణాని కి చెందిన 4వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకు లు పొన్నూరు లక్ష్మణ్ మహారాజుల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నమయ్యారు.

## రోడ్డు వెడల్పు లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదు

**స్థానిక సంస్థల అదనప కలెక్టర్ రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ**




**గోదావరిఖని,ఏప్రిల్05(సూర్య రేఖ)** రామగుండం (గోదావరిఖని) రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోదావరిఖని బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహం తొలగిస్తారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని,ప్రజలు ఎవరు ఇటువంటి అపోహలను నమ్మ వద్దని,రోడ్డు వెడల్పులో విగ్రహాల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో ఉండదని,ప్రజలు అనవసర ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన తాజా మాజీ కార్పొరేటర్

**దొంత శ్రీనివాస్**



**గోదావరిఖని,ఏప్రిల్05(సూర్య రేఖ):** రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 33వ డివిజన్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 33వ డివిజన్ లో రేషన్ షాప్ లో అర్హులైన తెల్ల రేషన్ కార్డ్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీనాయకులు డివిజన్ అధ్యక్షులు మారుపాక శంకర్,బండి రాము,దొంతుల కిరణ్,డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్ లో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు

**దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**రామగుండం,ఏప్రిల్05(సూర్య రేఖ)** రామగుండం పోలీస్ కమీషన రేటులో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ బాబూ జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నూ..స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్పూర్తివంత మైన సేవలు అందించారని,గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని,అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు.జగ్జీవన్రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు.మనం అందరం కలిసి పని చేసి సమాజం,రాష్ట్రం అబివృద్ధి ఉంటుందని మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని,ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగినది అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారు.ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘ వేంద్ర రావు,ఎఆర్ ఎసిపి ప్రతాప్,ఇన్స్పెక్టర్ లు సతీష్,ప్రేం, శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్,శ్రీనివాస్,మల్లేశం,ఆర్ఎస్ఐ విశ్వజా,సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ కుటుంబం పాత్ర ఎంతో ఉంది..





**వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి జానయ్య**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బాబు జగ్జీవన్ రావు కూతురైన మీరా కుమార్ పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందేలా చేయడంలో ఆమె చేసిన కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. లోక్ సభ స్పీకర్ గా వ్యవహరించిన ఆమె తెలంగాణ చట్ట సవరణ బిల్లుపై చర్చ జరిగి ఆమోదం పొందడంలో అందరిని సమన్వయ పరచి సమయస్ఫూర్తితో వ్యవహరించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్రంలో 32 ఏళ్ల పాటు, ఉప ప్రధానిగా,రక్షణ, వ్యవసాయం, న్యాయశాఖ వంటి అనేక కీలక మంత్రి పదవులు నిర్వహించిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అలాగే,ప్రొఫెసర్ ఎన్జీరంగా తర్వాత,50 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా కొనసాగిన నాయకుడు అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ గొప్ప పరిపాలన దక్షత కలిగిన నాయకుడని,బంగ్లాదేశ్ ఏర్పాటులోనూ..ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో హరిత విప్లవం సాధించడంలో ఆయన పోషించిన పాత్ర కీలకమని చెప్పారు.జగ్జీవన్ రామ్ తల్లిదండ్రులు చదువు విలువ తెలిసిన వారనీ కాబట్టే,జగ్జీవన్ రామ్ ను కూడా ఉన్నత చదువులు చదివించారని తెలిపారు. చదువు వల్ల ఆయన అపార జ్ఞానం పొందగలిగారని, ఫలితంగా ఆయన చేపట్టిన అనేక పదవులను విజయవంతంగా నిర్వహించ గలిగారని ఉపకులపతి ఆల్దాస్ జానయ్య కొనియాడారు. రిజిస్ట్రార్ డాక్టర్. జి.ఇ.సిహెచ్. విద్యాసాగర్‌తో పాటు విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు,బోధన – బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం





**బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పాటుపడాలి..**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడం రామేశ్వర్ రావు**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** చిన్నతనంలోనే అంటరానితనాన్ని,కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడం రామేశ్వర్ రావు అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం అరంఘర్ చౌరస్తా ఆయన విగ్రహానికి రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే జర్నలిస్టు నాయకులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు అన్నారు. స్వాతంత్ర్య సమరంలో సైతం పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు.భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ,రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుంచి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ,సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ,ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు.పదవులకు వన్నె తెచ్చిన నాయకులు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. దూరదృష్టితో ఆనాడే జగ్జీవన్ రామ్ రైతు ప్రయోజన పనులు చేశారన్నారు. దేశ ఉపప్రధానిగా పని చేశారని గుర్తు చేశారు. జడ్పీ చైర్మన్‌లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ప్రతీ ఒక్కరు అనుసరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువగా అవార్డులు రావడం హర్షనీయమ న్నారు. ప్రతీ ఒక్కరు చదువుకుంటేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.నివాళులర్పించిన వారిలో జర్నలిస్టు ప్రతినిధులు వెంకటేష్,వర్కాల చందు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల ఏదుర్కోలు ఉత్సవం



**మందమర్రి,ఏప్రిల్05(సూర్యరేఖ)** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కీలక ఘట్టమైన ఎదుర్కోలు వేడుకను మందమర్రి పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ నివాసంలో శనివారం ఆధ్యాంతం కనుల పండుగగా జరిగింది.ఆలయ పూజారులు పాల్గొని ఎస్సై దంపతులచే శ్రీ సీతారాముల ఎదుర్కోలు ఉత్సవాన్ని భక్తుల నడుమ తన్మయత్వంతో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు హనుమాన్ మాల ధారణ స్వాములు, మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఊరేగింపుగా స్వామి అమ్మవార్లను పంచముఖి ఆలయానికి తీసుకెళ్లారు.ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం ఎదుట గల మిథిలా మైదానంలో ఏర్పాటు చేసిన శోభిత కళ్యాణ మండపం ముస్తాబు అయ్యింది.శ్రీ సీతారాముల వారి కళ్యాణం తిలకించేందుకు వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తలంబ్రాల బియ్యంతో విచ్చేసి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని కళ్యాణ మహోత్సవం వీక్షించి స్వామివారి తీర్థ ప్రసాదములు తీసుకొని తరించగలరని పూజారులు కృష్ణకాంతాచార్యులు,శ్రీకాంతాచార్యులు తెలిపారు

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత.



**శివంపేట,మార్చి5(సూర్య రేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం లోని చేన్నాపూర్ గ్రామానికి చెందిన మన్నే బిక్షపతికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.47,500 మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ చెక్కును కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,అల్లిపురం ఆంజనేయులుకు అల్లిపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ద్వారా అందజేయడం జరిగింది.

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంతో మోడీకి పాలాభిషేకం..



**మందమర్రి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.శనివారం మందమర్రి బిఎంఎస్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి మాట్లాడుతూ...వక్ఫ్ బోర్డ్ కు ఉన్న అపరిమిత అధికారాలను నియంత్రించేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వక్ఫ్ చట్టం 1995కి సవరణలు చేస్తూ తీసుకు వచ్చిన బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టగా ఆమోదం లభించిందని,ఇదో చారిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తం చేశారు.కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ బోర్డు వ్యవస్థలో పారదర్శకత, జవాబు దారి తనం లోపించిందని,ఇన్నాళ్లు అట్టడుగునా ఉండిపోయిన వర్గాలకు తాజా బిల్లుతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు ఆరుముల్ల పోశం,దేవరనేని సంజీవరావు, మల్యాల రాజమల్లు,కట్ల తిరుపతి, రంగు శ్రీనివాస్,పారిపెల్లి శ్రీనివాస్, శనిగారపు శ్రీనివాస్,ఎస్.నరేష్,ఏం.రమేష్,బి.సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## డీకే అరుణమ్మను కలిసి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ లోక్ సభ,రాజ్యసభలో విజయవంతంగా పాస్ అయిన సందర్భంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా ఉన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మను బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఓ పక్క పార్లమెంట్ లో మహబూబ్ నగర్ సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తూ,మరోపక్క దేశం అంతా పర్యటించి వక్ఫ్ బిల్లు కమిటీలో కీలకపాత్ర వహించి,ప్రధానమంత్రి మోడీ,హోమ్ మంత్రి అమిత్ షా నమ్మకాన్ని నిలబెట్టిన నాయకురాలు అరుణమ్మ అని బాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తల గౌరవాన్ని ఎల్లప్పుడూ నిలబెడతా అని,ప్రధానమంత్రి,హోంమంత్రి,బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డాలు తనపై ఉంచిన నమ్మకం ఎప్పుడూ నిలబెట్టే విధంగా తన పనితీరు ఉంటుందని అరుణమ్మ తెలిపారు.తమకు ఎంతో ఆనందం ఇచ్చిందని బాల్ రెడ్డి తెలిపారు.తనతోపాటు లక్ష్మీకాంత్ రెడ్డి,రవి కుమార్, జయదీప్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణ దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు...





**బెల్లంపల్లి,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ ఆఫిస్ ఏరియా పూజ్య బాబుజగ్జీవన్ 118 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట ప్రవీణ్ తో కలిసి బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, లు పూలమాలసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు.దళిత రత్న అవార్డు గ్రహీత చిలుక రాజనర్సు మాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రామ్ ని స్మరించుకోవడం అంటే భారత దేశ స్వాతంత్ర్య సామాజిక ఘట్టాలను గుర్తుచేసు కోవ డమే,ఆయన కుల అణిచివేతలు, అంద మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా సామాజిక, సంస్కరణ ఉద్యమంలో తన కంటూ ఒక స్థానం, సంపాదిం చుకున్నాడు.కుల రహిత సమాజం కోసం జీవితాంతం పోరాటం చేయడం జరిగిందన్నారు. ఆయనే నవయుగ వైతాళికుడు, పూజ్య బాబు జగ్జీవన్ రమ్ ఆయన బీహార్ రాష్ట్రంలోని శాబాద్ జిల్లా చంద్వాలో సామాన్య పెద దళిత కుటుంబం లో 1908 ఏప్రిల్ 15 తేదిన వాసంతిదేవి.షోబిరావ్ దంపతులకు జన్మించారు. ఎన్నో అవమానాలు, ఛీత్కారాలు ఎదురుకున్నాడు. ఆయన1909లో ప్రాథమిక విద్య 1926లో మెట్రిలేషన్ పూర్తిచేసి, 1931లో కొలకత్తా యూనివర్సిటీలో బిఎస్సి పూర్తి చేసాడు. అప్పుడే ఆయన సామాజిక వెనకబాటు తనంపై పోరాటం చేశారని తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ 1935 లో బీహార్ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసి విజయం సాధించారు.అతి చిన్న వయసులోనే అంటే 27 ఏళ్లకే ఎంఎల్ఏ అయ్యారు.బీహార్ ప్రోవెన్షయల్ లెజిస్లేచర్ 15 సీట్లకు పోటీ చేసే మొత్తం 15 సీట్లు కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు.ఆయన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కసారి కూడా ఓటమి ఎరుగలేదు.ఈ దేశంలో 30 ఏళ్ళు వివిధ శాఖల్లో కేబినేట్ మంత్రిగా సేవలు అందించి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. 1946లో జవహర్ లాల్ నెహ్రు తాత్కాలిక క్యాబినెట్ లో మంత్రిగా పనిచేశారు అతిచిన్న వయసు ఉన్న మంత్రిగా కూడా రికార్డ్ సృష్టించాడు.అలాగే తరువాత కూడా రక్షణ శాఖ. రైల్వే శాఖ,కార్మిక శాఖ,వ్యవసాయ శాఖ, రవాణా శాఖ,తదితర శాఖల్లో కేబినేట్ మంత్రిగా పని చేశారు.1975 నుండి 77 వరకు ఎమర్జెన్సీ కాలంలో కాంగ్రెస్ పార్టీతో విభేదించి కాంగ్రెస్ పర్ డెమొక్రాసి పార్టీ పేట్టారు.దళిత అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేశారు.మురార్జి దేశాయ్ కేబినెట్ లో ఉప ప్రధానిగా పనిచేశారు. మొట్టమొదటి ఒక దళితుడు ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర కెక్కడు.అదే కాకుండా ఈ దేశ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్న కూడా కొందరు చేసిన కుట్రల వల్ల ప్రధాని కలేక పోయాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోమస రాజం, ప్రధాన కార్యదర్శి బత్తుల రాజలింగు, ఉపాధ్య క్షుడు ఎనగందుల శివాజీ,కారెంగుల మల్లేష్, కలాలి నర్సయ్య, ఇడిగిరాల ప్రసాద్, కుషణపల్లి నారాయణ,అరికిళ్ళ దుర్గయ్య, కుషణ పల్లి నారాయణ,గడ్డల కుమార్, సబ్బాలి రాజనర్సు గోగర్ల శేఖర్, దుర్గం చక్రవర్తి, తంగపల్లి వెంకటేశ్, బెడ్డేల మహేందర్, పుల్లరి కనకరాజు,దాగం తిరుపతి, గోమస వినోద్,సమర్ల కృష్ణ తదితరలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిజాయితీ,బిజెపి రౌడీయిజం





**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బిజెపి,కాంగ్రెస్ నాయకుల మధ్య వివాదం..**

**ఉమ్మడి ఆదిలాబాద్,ఏప్రిల్ 5, (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమం లో భాగంగా కిష్టంపేట రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేశారు.మోడీ ప్రభుత్వం దేశంలో పేద ప్రజలకు ఇప్పటివరకు ఏమి చేయలేదని,బిజెపి నాయకులు కొందరు శనివారం రేషన్ షాప్ ముందు నరేంద్ర మోడీ ఫ్లెక్సీ బొమ్మను పెట్టి పాలాభిషేకం చేయడాన్ని ,కాంగ్రెస్ నాయకులు అగ్రం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు దేశ ప్రజల గురించి పట్టించుకోని బిజెపి ప్రభుత్వం వారి పాలనపై ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న భయంతో కులమతాలు కొత్త బిల్లుల మధ్య చిచ్చులు పెట్టడం తప్ప,దేశ ప్రజలకు ఎలాంటి లాభం చేకూర్చలేదని ఆరోపించారు.బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఇప్పటివరకు సరఫరా చేయని బియ్యం,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుంటే,మోడీ ఫోటో పెట్టుకుని పాలాభిషేకం చేయడం ఇది బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటుగా భావించాలని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.నరేంద్ర మోడీ ఫోటోలు చించి కింద పడేశారు.అంతా ప్రేమ అభిమానం ఉంటే పథకాలను ప్రవేశపెట్టి మోడీ ఫోటో పెట్టుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో మోడీ ఫోటో పెట్టమని, రాజకీయం చేయడం ఏమిటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.బిజెపి నాయకుల పనితీరు చూస్తే "సొమ్ము ఒకడిది,సోకు ఒక్కడిది ' అన్నట్టు కష్టపడి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరేటట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే మా పథకాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు తెలంగాణకు బడ్జెట్ ఇవ్వకుండా మేము ప్రవేశపెట్టినటువంటి పథకాలలో మోడీ ఫోటో పెట్టుకోవడం ఏమిటని వారు ఆగ్రహానికి లోనయ్యారు.స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంతో వివాదం సద్దుమణిగింది.

# ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో విజయం సాధించిన బట్వాన్ పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు...

## విద్యార్థులకు అభినందించిన ప్రధానోపాధ్యాయులు దామోదర్



**బెల్లంపల్లి,ఏప్రిల్ 5 (సూర్యరేఖ)** తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ టిడబ్ల్యుఆర్ ఈఐఎస్ లలో 5 వ తరగతి ప్రవేశాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిజిసి ఈటి-2025 ద్వారా నిర్వహించిన ప్రవేశ పరీక్షలో విజయదుంధుభి మోగించిన బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఎంపియుపిఎస్ 4వ తరగతి విద్యార్థులు మొత్తం 8 మంది ప్రవేశ పరీక్ష రాస్తే అందులో 7 గురు మొదటి విడతలోనే వివిధ విద్యాలయాల్లో సీట్లు సాధించి తమ సత్తా చాటారు.సీట్లు సాధించిన వారి వివరాల,గోమాస సన్విత్,బి.బెల్లంపల్లి ఇడిగిరాల అజయ్ కుమార్,బి. బెల్లంపల్లి,పోగుల అద్విత్,బి.కాసిపేట్ గోమాస సహస్ర ,జి.మందమరి, రామటెంకి వరలక్ష్మి,జి. బెల్లంపల్లి,దర్శనాల హైసుక జి.బెల్లంపల్లి,మాలోత్ శైలజ, జి.రెబ్బెనవాసులుగా ప్రధానోపాధ్యాయుడు దామోదర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమర యోధుడు బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహోన్నతుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం మాత్రమే కాకుండా ఇతర వర్గాల కోసం పార్లమెంట్లో ఎనలేని కృషిచేసి చరిత్రలో తనదైన ముద్ర వేసుకొన మహా నాయకుడని కొనియాడారు.తన 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయములు ఎన్నో పదవులు అధిరోహించారని క్యాబినెట్ హోదాలో ఎన్నో సంస్కరణలు చేశారని,అటువంటి మహనీయుని ఆశయాలను కొనసాగించే విధంగా మనమందరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి వేడుకలు..

**డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త**



**రామంతాపూర్,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో రామంతపూర్ మెయిన్ రోడ్ మినీ ట్యాంక్ బండ్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు.రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...స్వాతంత్ర సమరయోధుడు, దళిత బాంధవుడు,సమతావాది సంఘసంస్కర్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్,రేవు నరసింహ కురుమ,సంకూరి కుమారస్వామి,ఉలుగొండ నారాయణదాసు,దళిత మోర్చా డివిజన్ అధ్యక్షులు పడిగం నాగేష్,ఊరే నాగేష్ గుప్తా,నందకిషోర్ యాదవ్,షాగ రవీందర్, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సావుల్ల శ్రీను,శ్రీనివాస్, తమ్మలి రవి,పలుగుల అంజయ్య పటేల్, దర్శనాల సుధాకర్,జెక్క పర్వతాలు,ఆనంద్,జట్టా సాయి ధీరజ్, అంబటి భాగ్యలక్ష్మి,అరుణ, శీలం సుధారాణి, దయానంద రెడ్డి,ప్రభు లింగం, వెంపటి మధు,డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**



**ఉప్పల్,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రూ.33 లక్షల నిధులతో నిర్మించిన మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ...తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి,గంధం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు బోసాని పవన్ జహాగీర్,కాలని అధ్యక్షుడు సంతోష్,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

# మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి





**ఉప్పల్,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ అధ్యక్షులు కొలెపాక అంజయ్య ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించి,50 ఏళ్లపాటు పార్లమెంటేరియన్ గా 30 ఏళ్ళు పాటు కేంద్రమంత్రిగా,ఆధునిక భారతదేశపు నిర్మణానికి స్ఫూర్తివంతమైన సేవలు అందించి తన జీవితాన్ని సమసమాజ స్థాపన కొరకు కృషి చేసిన ఘనత మన భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కే చెందుతుందని వివరించారు. జగ్జీవన్ రామ్ కోరుకున్న అసమానతలు లేని ఒక స్వేచ్ఛయూత ప్రజాస్వామ్యం కోసం ఎనలేని కృషి చేసిన వారి అడుగుజాడల్లో మనం పాయనించాలని హితవు పలికారు. ఈ దేశపు అభివృద్ధికి పాటుపడిన ఆదర్శప్రధాత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుల స్మృతికి ఘన నివాళి అర్పిస్తున్నానని పరమేశ్వర్ రెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జై బాపు,జై బీమ్,జై సంవిధాన్ కోర్డినేటర్ సీతారాంరెడ్డి, డివిజన్ అధ్యక్షులు అంజయ్య శ్రీనివాస్, మల్లికార్జున్ నవీన్, కిషోర్, నరేందర్, మల్లేష్,శ్రవణ్ గౌడ్ రమేష్, వేణు శ్రీనివాస్ టిల్లు,సురేష్ గౌడ్ సమ్మయ్య, శ్రీకాంత్, వేణు జెమినీ,లాజర్ అనిల్, నిక్కీగౌడ్, జోసఫ్, అంజయ్య,రాణి,శిరీష, యాకూబ్ పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు ముస్లింలు మద్దతివ్వాలి

**బిజెపి నేత కొయ్యల ఏమాజి**

**మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం..**




**బెల్లంపల్లి,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ముస్లింల మేలుకొరకు తీసు కొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు ముస్లింలు,దేశ ప్రజలు అందరూ మద్దతివ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు.వక్ఫ్ బోర్డు బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణ అధ్యక్షురాలు దార కల్యాణి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రదాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వక్ఫ్ బోర్డ్ బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం గొప్ప విషయం అని,తద్వారా నిరుపేద ముస్లింలకు లాభం చేకూరుతుందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగానే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.వక్ఫ్ బోర్డ్ వద్ద దేశంలో సుమారుగా 9 లక్షల ఎకరాలు,రాష్ట్రంలో 72 వేల ఎకరాలు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 11 వేల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని అవన్నీ కొంతమంది కబంధ హస్తములలో ఉన్నాయన్నారు. పేద ముస్లింలకు లబ్ధి చేకూర్చడమే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని,వారు పేద ముస్లింలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,అసంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్,సీనియర్ నాయకులు బోల్లెడ్ల కేశవరెడ్డి, ఉప్పుల మోహన్, యువ నాయకుడు కునిరాజుల అరవింద్,మహిళా మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, బీసీ మోర్చ జిల్లా నాయకులు ఆకుల శంకర్, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత,ఎర్రోజు శ్రీనివాస్,పుల్లరి రాము, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్,ఏప్రిల్ 5 (సూర్యరేఖ)**సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కి 117వ జయంతి సందర్భంగా మల్లాపూర్ లో ఆయన విగ్రహానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకు లు నెమలి అనిల్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వాతంత్ర సమరయోధు డిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించి 50 ఏళ్లపాటు పార్లమెంటేరియన్ గా 30 ఏళ్ళు పాటు కేంద్రమంత్రిగా ఆధునిక భారతదేశపు నిర్మణానికి స్ఫూర్తివంతమైన సేవలు అందించి తన జీవితాన్ని సమసమాజ స్థాపన కొరకు కృషి చేసిన ఘనత మన భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కే చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 1,3,5వ సెమిస్టర్ల డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లింపుకు అవకాశం..

**కేయూ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించండి..**

**ఈ నెల 11వ తేదీ వరకు ఆన్లైన్లో 'ఆక్టోపాడ్' ద్వారా కట్టాలి..**

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**




**బెల్లంపల్లి,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 11వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీక్,లు తెలిపారు.కళాశాలలో బిఏ,బీకాం,బీఎస్సీ చదువుతున్న మొదటి,మూడవ,ఐదవ,సెమిస్టర్ విద్యార్థులు ఈ మేరకు నిర్ణయించిన ఫీజులు మీసేవ ద్వారా,ఇంటర్నెట్ సెంటర్ ద్వారా,ఆన్లైన్ లో 'ఆక్టోపాడ్' ద్వారా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు.ఏప్రిల్ లో జరగనున్న రెగ్యులర్,బ్యాక్లాగ్ పరీక్షల నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యా సంవత్సరం వృధా కాకుండా ఈ అవకాశాన్ని కల్పించిందని వివరించారు.ఇతర వివరాలకు కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో కో-ఆర్డినేటర్ రఫీక్ ని ఈ ఫోన్ నెంబర్ 7013530814,9959269975లో సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

## అంబేద్కర్ విగ్రహం వంతెన పైనుండి త్వరలో రాకపోకలు ప్రారంభం..

**కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**నాచారం,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** భవానినగర్ రోడ్డులో నాచారం పెద్దనాలపై అంబేద్కర్ విగ్రహం వద్ద రూ 94 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్ వంతెన యొక్క స్లాబ్ నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరిగింది.వంతెన నిర్మాణం చాలా దృఢంగా నిర్మించడమైనదని,అలాగే విశాలవంతంగా ఉండేలా పది మీటర్ల వెడల్పుతో నిర్మించామని కార్పొరేటర్ తెలియజేశారు.త్వరలోనే అంబేద్కర్ విగ్రహం వంతెనపై నుండి రాకపోకలు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాస పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్న గౌడ్,భాను,వాసు,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి..

**లెదర్ పార్కులో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.**

**లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయకుమార్**



**మందమర్రి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** విద్యార్థి దశనుండే సామాజిక అంశాలపై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా ఎదిగిన సామాజిక దళితోద్దారకుడు,దార్శనికుడు,సంఘ సంస్కర్త,మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి అని లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయకుమార్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకోని శనివారం పట్టణంలోని పాలచెట్టు ఏరియాలోని మలుపు లెదర్ పార్క్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని వేడుకలను ఘనంగా నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొలుగూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ... బిహార్లోని చంద్వాలో 1908లో జన్మించిన ఆయన విద్యార్థి దశనుండే సామాజిక అంశాలపై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి అని అన్నారు.సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ప్రజా ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సమ సమాజ స్థాపన కోసం తపించిన బాబూజీ విగ్రహాన్ని లెదర్ పార్కులో ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యమ నాయకులు సంగి సంతోష్, ఉప్పులేటి నరేష్,తుంగపిండి రాజేష్ కుమార్,నోముల దుర్గప్రసాద్, సోమారపు సామెల్,సుద్దాల జనార్ధన్, దరిపెల్లి కనకయ్య,కొలుగూరి పృథ్వీరాజ్,మహిళా నాయకురాల్లు బత్తుల సరిత,బొడ్డు వినోద,దరిపెల్లి స్వరూపరాణి,దాసరి సమత,కాంపెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 6 ఏప్రిల్ 2025

# చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి





**ఉప్పల్,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ప్రతినిధులు శామీర్పేట చంద్రయ్య,దాసరి యాదగిరి, ల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ దేవసాని బాల చందర్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివా ళులర్పించారు.ఈ సంద ర్భంగా దేవసాని బాలచం దర్ మాట్లాడుతూ. అణగారిన వర్గాలకు అహ ర్నిశలు కృషి చేసిన మహనీయుడు సంఘసంస్కర్త అని కొనియాడారు.వారి ఆశలు కనుగుణంగా మనందరం నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.సామాజిక సమానత్వం కోసం జీవితమంతా పోరాడిన మహనీయుడని తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వంలో అనేక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా పని చేసి వన్నె తెచ్చిన మహనీయుడు ఆదర్శమూర్తి ఆదర్శమూర్తి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి చిలుక నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగి స్వామి యాదవ్,సీనియర్ నాయకులు పాల్వంచ విట్టల్, తిరుపతి సత్యనారాయణ,కిషన్,కార్తీక్,బోడ విద్యాసాగర్ సార్,పెండెం నాగార్జునసాగర్, ముత్యాల కృష్ణారెడ్డి,తాటికంటి కిరణ్,వాసు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి తైబజార్ పేరుతో నిలువు దోపిడి..







**మున్సిపల్ కమిషనర్ కి అన్ని తెలిసే జరుగుతున్నాయి.?**
**పరిగి తైబజార్ లో రైతులు,చిరు వ్యాపారుల నుండి నిలువు దోపిడీకి పాల్పడుతున్న పట్టించుకోని అధికారులు.?**
**దోపిడిని అరికట్టాల్సిన అధికారులే అండగా నిలుస్తున్నారా.!**
**బాధితులే ప్రశ్నించాల.!సాధారణ పౌరులు ప్రశ్నిస్తే మౌఖికంగా దాడికి దిగుతున్న మున్సిపల్ కమిషనర్**
**మున్సిపల్ కమిషనర్ ని ఇదేంటంటే ప్రశ్నిస్తే..నాపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడని వాపోయిన బాధితులు..**

**పరిగి,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** పురపాలక సంఘం అభివృద్ధి నిమిత్తం (మార్కెట్ )తై బజార్ ను బహిరంగ వేలంపాటలో వేలం దక్కించుకున్న వారు మున్సిపాలిటీ నియమించిన రేట్లకే రైతుల నుండి డబ్బులు వసూలు చేయాల్సి నియమం ఉన్నప్పటికీ నియమాలను వివిధంగా దోపిడీకి తై బజార్ నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.వికారాబాద్ జిల్లా పరిగి మండలం మున్సిపాలిటీ పరిధిలో ప్రతి శు క్రవారం, శనివారం మార్కెట్లో తోపుడుబండ్ల వ్యాపారులు, కూరగాయలు అమ్మే రైతుల నుండి నియమాలను అనుసరిస్తూ తీసుకోవాల్సిన రేట్లకు విరుద్ధంగా అధికంగా డబల్ రేట్లు తీసుకుంటూ దౌర్జన్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని వ్యాపారులు,రైతులు తెలిపారు.పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తై బజార్ బహిరంగ వేళము ప్రకటన ప్రకారం ఆకు కూరగాయలు అమ్మే వారి దగ్గర రూ.20 తీసుకోవాల్సి ఉండగా రూ.50 తీసుకుంటున్నారాని రైతులు ఆరోపిస్తున్నారు.ఒకవేళ నిర్వాహకులు అడిగినంత ఇవ్వనీ పక్షాన మ దగ్గరవ్యాపారుల దగ్గర సామాగ్రిని లాఖేల్తున్నారని వాపోయారు. ఈ విధంగా రూ.20 తీసుకోవాల్సిన వారి దగ్గర నుండి రూ.50 తీసుకోవాల్సి వారి దగ్గర నుండి రూ.100 తీసుకుంటున్నారనీ కూరగాయలు అమ్మే వారు చెబుతున్నారు.సాధారణ చిరు వ్యాపారులు నిజాన్ని చెప్పడానికి ఇంతల భయపడుతున్నారంటే వాస్తవానికి మార్కెట్లో ఎంత దౌర్జన్యంగా దోపిడీకి పాల్పడుతున్నారు ఊహించవచ్చు.. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్లో జరుగుతున్న ఈ అక్రమ దోపిడీపై సంబంధిత మున్సిపల్ కమిషనర్ స్పందించి దోపిడీకి పాల్పడుతున్న తై బజార్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతులు,చిరు వ్యాపారులు బాధితులు వాపోతున్నారు.

**సాధారణ ప్రజలు ప్రశ్నిస్తే బెదిరిస్తారా.?**

**మహమ్మద్ ముఖిద్ తెలిపిన వివరాల ప్రకారం..**

పరిగిలో తై బజార్ పేరు మీద జరుగుతున్న దోపిడీపై మున్సిపల్ కమిషనర్ ని తైబజార్ బహిరంగ వేల ప్రకటన ప్రకారం ఒక లారీకి రూ.100 తీసుకోవాల్సి ఉండగా రూ. 250 నుండి రూ.350 ఎందుకు తీసుకుంటున్నారని హైకోర్టు ఆదేశాలు ఉన్న సంబంధిత కాపీని సాక్షాధారాలుగా చూపిస్తూ ప్రశ్నిస్తే సంబంధిత మున్సిపల్ కమిషనర్ మౌకికంగా నాపై దాడికి దిగుతున్నారు.ఈ విషయంపై ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి పరిగి మార్కెట్ లో తై బజారు పేరు మీద దోపిడికి పాల్పడుతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# గొప్ప సంఘ సంస్కర్త..బాబూ జగ్జీవన్ రామ్

## టేక్మాల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు :నిమ్మ రమేష్

## మెదక్ జిల్లా మైనారిటీ చైర్మన్ :షైక్ మజాహార్



**మెదక్,మార్చి05(సూర్యరేఖ)** భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు,స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల కార్యాలయాలలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ...ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ చైర్మన్ మజర్ మాట్లాడుతూ...బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఎంపీగా,కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాపయ్య,కిషోర్, మహేష్ రెడ్డి,సర్వాణి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర ప్రసాద్ అకాల మృతి ...నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి

**హబ్సిగూడ చెందిన బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీఆర్**



**ఉప్పల్,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** హబ్సిగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి కుమారుడు రాఘవేంద్ర ప్రసాద్ శుక్రవారం రాత్రి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.రాఘవేంద్ర ప్రసాద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాఘవేంద్ర ప్రసాద్ చేసిన సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బాబు జాగ్జీవన్ రావు జయంతి వేడుకలు..



**తుర్కయంజాల్,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జాగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు చిన్నయ్య, మేతరీ అశోక్,గౌతమ్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,కొత్తకుర్మ శ్రీశైలం,లు బాబు జాగ్జీవన్ రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ...బడుగు,బలహీన వర్గా ల అభ్యున్నతికి పాటు పడిన మహానేత బాబు జాగ్జీవన్ రావు అన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు..



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రావు స్వాతంత్ర పోరాటంలో చేసిన సేవలపై కొనియాడారు.వారు ఆచరించిన మార్గంలో అందరూ నడవాలని కోరారు.ఈ జయంతి కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,అంజయ్య మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో చండీ పరివార సభ్యులు.



**కామారెడ్డి,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం కేంద్రంలో వెలసిన శ్రీ శబరిమాత ఆలయంలో నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజోత్సవ వేడుకలకు చండీ పరివార సభ్యులు హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం రుద్ర సహిత నవ చండి హెూమం నిర్వహించారు. ఆదివారం పాదుక పూజలు సీతారామ కళ్యాణ మహెూత్సవంతో పాటు రథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మంచిర్యాలలో 'జై బాపు.. జై భీం..జై సంవిధాన్ యాత్ర'..





**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** జై బాపు..జై భీం..జై సంవిధాన్ యాత్రను మంచిర్యాల పట్టణంలోని 6వ వార్డులో వార్డ్ ఇంచార్జ్ అర్కాల హేమలత ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కరపత్రాలు చేరవేస్తూ పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా అర్కాల హేమలత మాట్లాడుతూ. అంబేద్కర్, మహాత్మా గాంధీతో పాటు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో అఖిల భరత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంచిర్యాల పట్టణంలో జై బాపు. జై భీం..జై సంవిధాన్ యాత్ర 4వ రోజు కొనసాగుతుందన్నారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు 6వ వార్డు నుండి 19వార్డ్ లో రాజ్యాంగ రక్షణ గురించి కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. 6వ వార్డు హనుమాన్ టెంపుల్ వద్ద మొదలైన యాత్ర 19 వ వార్డు మీదుగా కొనసాగి ఓవర్ బ్రిడ్జి వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,పట్టణ కో-ఆర్డినేటర్ గడ్డం త్రిమూర్తి, జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత,మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, మాజీ కౌన్సిలర్లు వేములపల్లి సంజీవ్,రామగిరి బాణేష్, వంగపల్లి రవీందర్,రాష్ట్ర మహిళా నాయకురాలు అర్కాల హేమలత,మాజీ పట్టణ యూత్ అధ్యక్షులు షేర్ పవన్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ జలీల్,అర్కల రాజన్న, కృష్ణమూర్తి, పుప్పాల శ్రీనివాస్ వంగల రమేష్ లావణ్య, శంకరమ్మ, సత్యవతి, నాగరాజు నేహా, పోషం, రవీందర్,భాస్కర్,చొప్పరి,పోషం, సత్యనారాయణ మల్లయ్య,రఘు,రవి,శంకరయ్య, రవీందర్‌రెడ్డి బీసీ ఎస్సి,మహిళా,యువజన, మైనారిటీ నాయకులు, ఎన్ ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి





ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్,మార్చి05(సూర్యరేఖ)** స్వాతంత్ర్య సమర యోధులు,సంఘ సంస్కర్త, సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు,భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించు కొని మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి జగ్జీవన్‌రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసం స్కర్త అని అన్నారు.40 సంవత్సరాల పాటు వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పని చేశారు.విద్య, వ్యవసాయం, రక్షణ,కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు.ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ తెలియజేశారు.ఆ మహానీయులను స్మరిస్తూ.. వారి అడుగు జాడల్లో నడుస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్,సాయుదదళ డిఎస్పి రంగా నాయక్,ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,ఆర్ఐ శైలెందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రామాయంపేట,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్117 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని ఆయనను స్మరించుకుంటున్నామని అన్నారు.డాక్టర్ జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గంలో జన్మించి భారతదేశ ఉన్నతమైనటువంటి పార్లమెంట్ యొక్క స్థాయిలో అనేక పదవులను అధిరోహించి భారత దేశ ఉప ప్రధాని పదవిని కూడా ఆయన అనుభవించడం జరిగిందని అన్నారు.నాటి కాలంలో అంటరానితనం భయంకరంగా ఉన్నప్పటికీని అంతా ఉన్నతమైన స్థానానికి చేరుకోని ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పార్లమెంటులో ఆయన గళం విప్పి పోరాడిన వ్యక్తి అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసిన మానవ



అట్టడుగు వర్గాల హక్కుల కొరకు పోరాటం చేసి రాజ్యాంగాన్ని ఇంప్లిమెంటేషన్ చేయాలని అంబేద్కర్ రైటర్ అయితే జగ్జీవన్ రామ్ ఫైటర్ గా పోరాటం చేసిన మహనీయుడు ఆయన సేవలు మరువలేని అన్నారు.కాబట్టి ఆయన ఆశయాలను అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాలు,దళిత సంఘాలు ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పక్షాలు అదేవిధంగా లైన్స్ క్లబ్ నాయకులు బీసీ సంఘం నాయకులు మెట్టు గంగారం,పోచమ్మల శ్రీనివాస్, దళిత నాయకులు విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతూరి రాజు,లద్ద నర్సింలు,తుడుం పెంటయ్య,మల్యాల కిషన్,ఎమ్మార్పీఎస్ నాయకులు అక్కిరి రాజు, జేరిపోతుల అశోక్,గడ్డం సిద్ధరాములు,ఎర్ర రాములు లయన్స్ క్లబ్ నాయకులు రాజశేఖర్ రెడ్డి,దేమే యాదగిరి, స్వచ్ఛంద సంస్థ కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## జీతభత్యాలు వెంటనే విడుదల చేయాలి మున్సిపల్ కార్మికులు..



**రామాయంపేట,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వినూత్న రీతిలో శనివారం రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమకు రెండు నెలలుగా సరైన వేతనాలు చెల్లించకుండా మున్సిపల్ కమిషనర్ ఎం. దేవేందర్ దురుసుగా ప్రవర్తిస్తున్నారని కార్మికులు ఆరోపించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు మున్సిపాలిటీ పరిధిలో మురుగు కాలువలు శుభ్రం చేస్తున్న తమను పట్టించుకుని నాధుడే కరువయ్యాడని వాపోయారు.తాము కుటుంబాలను ఎలా పోషించుకొని తాము జీవనం కొనసాగించాలని మండిపడ్డారు. శనివారం విధులు బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధులలో షాపుల వద్దకు వెళ్లి భిక్షాటన చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.పారిశుద్ధ్య కార్మికుల నిరసన కార్యక్రమంతో వీధులు శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వేదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తమకు పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు వెంటనే విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ ఈద్ మిలాప్




**ఉప్పల్,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రంజాన్ ఈద్ ములాబ్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఏ జలీల్ పాషా మాట్లాడుతూ...పవిత్రమైన రంజాన్ పర్వదినం మతాలకతీతంగా విజయవంతంగా ముగిసిందని పేర్కొన్నారు.రంజాన్ పర్వదినం అనంతరం అన్ని వర్గాల నాయకులను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ టీం ప్రతినిధులు యాదగిరెడ్డి,జంగారెడ్డి,రాజమల్లు,బ్రహ్మం, పెంటయ్య, చెంచుల్ సంతోష్,అడవయ్య, వేణు,మధు నరేష్,రాజు,శ్రీకాంత్,ఉప్పల్ టీమ్ అన్వర్ పాషా,ఖాజా భాయ్ మౌలానా,ఆఫ్జాల్, అసిఫ్,ఇబ్రహీం, మోసిన్, హబ్సిగూడ,మల్లాపూర్, ఏఎస్ రావునగర్,నాచారం తదితర ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం గ్రామ గ్రామాన జరుపుకోవాలి..

కె.వి.ఆర్.




**కామారెడ్డి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించాలని కామారెడ్డి శాసనసభ్యులు కటిపల్లి వెంకటరమణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు శనివారం కామారెడ్డి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వార్డుల్లో పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని కార్యకర్తలకు సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకులు,కార్యకర్త తప్పక పోటీ చేయాలని అన్నారు.ప్రతి బిజెపి కార్యకర్త ఇప్పటినుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలని సూచించారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుస్తారని, స్థానిక సంస్థల్లో గెలిపే పార్టీ బలాన్ని నిర్మిస్తుందని అందుకే ప్రతి ఒక్కరు పోటీ చేసి గెలిచి ప్రజలకు మరింత పారాదర్శకమైన పాలన అందించాలని అన్నారు ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ సభ్యులు నిపుల్ జైన్, నాయకులు సంధ్య వేణు, బాలరాజు నేహాల్,శ్రీకాంత్, సంతోష్ రెడ్డి,భరత్,శ్రీనివాస్,నరేందర్,శ్రీధర్,సంపత్, రమేష్,ప్రవీణ్,అనిల్,సురేష్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు




**నిజాంపేట,ఏప్రిల్05(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి ఉత్సవాలను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ...1975 సంవత్సరంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజల ప్రాథమిక హక్కులను రద్దు చేయడంతో ఇందిరా గాంధీ ఎదురులేని నాయకురాలుగా ఉన్న సమయంలో ఆమెకు ఎదురు తిరిగిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.ఆయన బీహార్ రాష్ట్రంలో చాంద్ గ్రామంలో 19 8 ఏప్రిల్ 5వ తేదీన జన్మించాడు.తల్లి వసంతి దేవి తండ్రి శోభిరామ్,లు ఆయన చిన్నతనంలోనే స్కూల్లో హిందువులకు ఒక కుండ క్రైస్తవులకు ఒక కుండా ముస్లింలకు ఒక కుండా అంటరాని వాళ్లకు ఒక్కకుండా ఏర్పాటు చేయడం జరిగింది.ఆ యొక్క కుండలను చూసి చలించిపోయి అందరికీ ఒకే కుండా ఉండాలన్న ఆలోచనతో అన్నిటిని మొదలుపెట్టడం జరిగింది. మనుషులంతా ఒక్కటే ఒకే కుండలో అందరం తాగాలి అని ఒక గొప్ప మనసుతో ఆలోచించేవాడు, బాబు జగ్జీరావ్ తండ్రి శోభిరామ్ సైన్యంలో పనిచేసేవాడు.అక్కడ అంటరానితనం వివక్ష చూసి అక్కడి నుండి ఇంటికి వచ్చి 20 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ,అంటరానితనం కులవృక్ష మీద ప్రజలకు చైతన్యం చేయడంజరిగింది. ఆయన సామాజికంగా,ఆర్థికంగా పేదరిక నిర్మూలనకు ఎంతో కృషి చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రావు అని వారు కొనియాడారు. 1929లో అంటరాని ప్రజల గురించి ఉత్తర ప్రదేశ్ బెంగాల్ బీహార్ ప్రజలను సమీకరించి 35 వేల మందితో ఊరేగింపు నిర్వహించాడు. ఆయన జీవితంలో అదొక గొప్ప చరిత్ర కలిగిన రోజు అదే ఆయన రాజకీయానికి పునాది 1935లో ఉప్పు సత్యాగ్రహం సందర్భంలో బాబు రాజేంద్రప్రసాద్ తో స్నేహం ఏర్పడింది, బాబు జగ్జీరావ్ 1931లో గొప్ప సైంటిస్ట్ కావాలని నిర్ణయంతో సైంటిస్ట్ ను అయితే నేను బాగుపడతా నా కుటుంబాలు బాగుపడతాయి, నేనే పోరాడాలి అని గొప్ప సంకల్పంతో ఆలోచన చేశారు. మద్యపానం నిషేదించాలి,పిల్లలను పశువుల కొట్టలాల్లో పనిచేయడం మానేయాలి, నా జాతి పిల్లలు చదువుకోవాలి అని కొన్ని అభిప్రాయాలతో అట్టడుగు వర్గాలకు ఒక దిక్సూచిగా నిలిచాడు. ఆయన జీవితంలో 50 సంవత్సరాలుగా ఓటమెరుగని పార్లమెంటు సభ్యులుగా గొల్లిపొందిన మహా ఉన్నతమైన వ్యక్తి,ఆయన ఈ భారత దేశ ఉప ప్రధాని పనిచేశారు.ఆయన ఈ దేశ కేంద్రకార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న క్రమంలో ఎయిర్ ఇండియా జాతీయం చేశారు.అందులో 7000 ఉద్యోగాలు బడుగు బలహీన వర్గాల బిడ్డలకు అమలు చేశారు, అదే విధంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 70 వేల ఉద్యోగాలు బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్ మాల మహానాడు కార్యదర్శి టంకరి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం,ఎరుకల సంఘం మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్, నర్సింలు,ఎండి బిలాల్, కొమ్మాట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం..

పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్.



**కామారెడ్డి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని 31 వ వార్డులో రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... నిరుపేదలందరూ సన్నబియ్యం తిని ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంనికి శ్రీకారం చుట్టారని ఆమె అన్నారు.కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాములోరి కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు..



**కామారెడ్డి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రాములోరి కళ్యాణానికి ఆలయాలు ముస్తాబయ్యాయి రామారెడ్డి మండల కేంద్రంలో వెలిసిన సీతారామచంద్రస్వామి ఆలయం, తాడ్వాయి మండల కేంద్రంలో శబరిమాత ఆశ్రమం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభయాంజ నేయ స్వామి దేవాలయం సీతా కోదండ రామస్వామి దేవాలయం తోపాటు జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముస్తాబయ్యాయి. హిందువులు చైత్రమాసం శు క్లపక్ష నవమి రోజున శ్రీరామనవమి పండుగ జరుపుకుంటారు. జిల్లావ్యాప్తం గా ఉన్న రామాలయాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణం పట్టాభిషేకం వేడుకలు నిర్వహిస్తున్నారు.

## ఆపత్కాలంలో కొండంత అండగా నిలిచిన యూత్ ఫర్ సొసైటీ..



**మందమర్రి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** ఆపత్కాలంలో ఉన్న నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ సభ్యులు ఆర్థిక సహాయం చేసి కొండంత అండగా నిలిచారు.మందమర్రి పట్టణంలోని మూడవ జోన్ కోదండ రామాలయం ప్రాంతంలో నివాసముంటున్న బాధిత నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ సభ్యులు శనివారం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ...నిరుపేద కుటుంబానికి చెందిన పాలితపు కుమారస్వామి - భవాని దంపతులకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు అఖిలేష్ గత రెండు నెలల క్రితం శ్రీరాంపూర్ లోని తన కళాశాలకు వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఎదురుగా వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని,ఈ ప్రమాదంలో బాధితుడి వెన్నుపూస,డిస్క్,మెదడు, నరాలు తీవ్ర గాయాలై మంచానికే అయ్యాడని,అసలే పేదరికం ఆపై ఇల్లు గడవడం కష్టమవుతున్న కష్ట పరిస్థితుల్లో కొడుకు తీవ్ర గాయాల పాలవడం కుటుంబానికి ఆర్థికంగా కష్టంగా మారిందని స్థానికుల ద్వార సమాచారం తెలుసుకొని బాధిత కుటుంబానికి తమ వంతుగా సహాయం అందించామన్నారు.ఆపత్కాలంలో పేద కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించిన తీరును ప్రశంసిస్తూ యూత్ ఫర్ సొసైటీ సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమం లో యూత్ ఫర్ సొసైటీ సభ్యులు మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్ బియ్యపు రవి కిరణ్, సొత్కు ఉదయ్,మంద మహేందర్,చోటు,ఒజ్జ గణేష్ రాజేష్, కళ్యాణ్, చింటూ,సుజిత్,సాత్విక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తు కాదు..

## ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో షాకింగ్ విషయాలు

**గాంధీనగర్:** వడోదరా కారు ప్రమాదం కేసులో విస్తుపోయే విషయం ఒకటి వెలుగు చూసింది. ఈ కేసులో నిందితుడు రక్షిత్ చౌరాసియా తానేం మద్యం సేవించి బండి నడపలేదంటూ మొదటి నుంచి వాదిస్తున్నాడు. అయితే.. తాజాగా తేలింది ఏంటంటే అతను, అతని స్నేహితులు గంజాయి తీసుకుని కారు నడిపారని!. మార్చి 13వ తేదీన హెూలీనాడు వడోదరా కరేలీబాగ్‌లోని అమ్రపాలి చౌరస్తాలో ఘోరం చోటు చేసుకుంది. 23 ఏళ్ల న్యాయ విద్యార్థి రక్షిత్ చౌరాసియా తన ఇద్దరు స్నేహితులతో కలిసి కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పలు వాహనాలకు మీదకు దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా.. మరో ఏడుగురుకి గాయాలయ్యాయి. ఈ ఘటన అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యింది. అంతేకాదు.. ఘటన తర్వాత కూడా చౌరాసియా ఏదో మత్తులో జోగుతూ "ఇంకో రౌండ్.. ఇంకో రౌండ్.. ఓం నమఃశివాయ" అంటూ మాట్లాడిన మాటలు కూడా వైరల్ అయ్యాయి. దీంతో అతను మద్యం సేవించి బండి నడిపి ఉంటాడని అంతా భావించారు.

## శ్రీరామనవమికి ముస్తాబైన శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయం..



**రామాయంపేట,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం 21వ వార్షికోత్సవ బ్రహ్మోత్స వాలు ఈ నెల 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం శ్రీరామ నవమి పర్వదినానికి అంగరంగ వైభవంగా ముస్తాబయింది.శ్రీ సీతారాము ల కళ్యాణ మహోత్సవం పూజ కార్యక్రమాలు వేద పండితులతో ఘనంగా కళ్యాణం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.దీనికి ఆలయం వద్ద సీతారాముల కళ్యాణానికి ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు తెలిపారు.ఈ సీతారాముల కళ్యాణం అనంతరం ఆలయం ఆవరణలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు తెలియపరచారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన..



**కామారెడ్డి,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఉదయం 12 గంటలకు రామారెడ్డి మండల కేంద్రంలో సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శబరిమాత ఆశ్రమం రజోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.తాడ్వాయి మండలం ఎర్రబహాడ్ శివాలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం రెండు గంటలకు సీత కోదండ రామస్వామి దేవాలయం కంకల్ గ్రామం తాడ్వాయి మండలంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు రామ్ లక్ష్మణ్ పల్లి,గాంధారి మండలంలో సీతా రామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో హాజరవుతారు.మధ్యాహ్నం మూడు గంటలకు రామాలయం బాణాపూర్ లింగంపేట్ మండలంలో సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

## తిప్పనగుల్లలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..




**నిజాంపేట,ఏప్రిల్05(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు సన్నబియ్యం అందించాలనే కృత నిశ్చయంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని కొనియాడారు.సన్నబియ్యానికి కృషి చేసిన రేవంత్ రెడ్డి,కి స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింలు,ఐలయ్య,మల్లేశం, కొమురయ్య,రమేష్ కృష్ణమూర్తి,భూమయ్య రాజు మురళి మనోహర్, రాములు,శంకర్,డీలర్ దేవదాసు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం రాఘవేంద్ర నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్




**నాచారం,ఏప్రిల్ 05 (సూర్యరేఖ)** అంబేద్కర్ సిద్ధాంతాలను పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహోన్నతుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కొనియాడారు.శనివారం నాచారం రాఘవేంద్రనగర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపకుడు నల్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,లు హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రావ్ అన్ని వర్గాలకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్,మాకుల సంజన్న దేవులపల్లి యాదగిరి,ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ, ఆరెపోగు ప్రమోద్, వేముల మారయ్య,కే. అశోక్,ఏళ్ల సంతోష్,రమేష్ బొడ్డు,శివ,బొజ్జ యాదగిరి, మల్లెల నర్సింగరావు,పల్లెర్ల నరేష్, రమేష్,దాసరి కర్ణ,హెచ్ఆర్ మోహన్, మామిడాల సంతోష్ రెడ్డి,కట్ట బుచ్చన్న గౌడ్, నరసింహ,వాసు, రఫిక్, రామచందర్,విజయ్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా కృషి





**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,ఏప్రిల్05(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు.గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు శనివారం లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సందర్శించారు. ఆకతాయి పిల్లలు సాయంత్రం కాగానే ఇరుకుగా ఉన్న వీధి నంబర్ 3 మొదట్లో కారు పార్కింగ్ చేస్తున్నారని, తద్వారా అత్యవసర పరిస్థితిలో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారనీ ఈ విషయమై పోలీసులకు తెలిపినా ప్రయోజనం శూన్యమని, ఇరుకుగా వీధిలోపల ఎక్కడబడితే అక్కడ కారులు పార్కింగ్ చేస్తున్నారని,తద్వారా వీధి గుండా బయటకు వెళ్లడానికి చాలా అవస్థ పడవలసి వస్తున్నట్లు స్థానికులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ఆస్తి పన్ను వసూలు కంటే మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లకు ప్రస్తుతం పెంచిన ఆస్తి పన్ను చాలా రెట్లు ఎక్కువగా ఉందని విస్తుపోతున్నారన్నారు.శునకాల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నామని వాపోయారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగలేదని, అందుకు కారణంగా తరచూ డ్రైనేజీ సమస్య తలెత్తుతుందనీ దానికి తోడు వారానికి ఒక పర్యాయం వీధులను ఉడుస్తున్నారని తెలిపారు.మంచినీటి ఎద్దడి కూడా తీవ్రంగా ఉందనీ,జలమండలి వారి ట్యాంకర్స్ సదుపాయం కూడా సరిగ్గా లేదని, ప్రైవేట్ ట్యాంకర్ల వారు ఈ కారణంగా అధిక ధర వసూలు చేస్తున్నారనీ ఆర్ధిక భారం పడుతున్నదని విలవిలలాడుతున్నారని తెలిపారు.కావున సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అందె లక్ష్మణ్ రావు,బుద్ధోలు బాబు,గోరుకంటి విఠల్ యాలాల కిరణ్,బండ మీది మల్లేష్,శ్రీనివాస్ చారి రాజేంద్రప్రసాద్, సుమనళిని,రమణ మూర్తి, బాలాజీ, రాజు, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సాహసం

రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాష్



**అందోల్,ఏప్రిల్05(సూర్యరేఖ)** స్వాతంత్ర్య సమరయోధుడు,భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయనకు డా.ముప్పారం ప్రకాశం ఘన నివాళులు అర్పించారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి 118 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ముప్పారం ప్రకాశం ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ..బాబూజీ అంటే స్వతంత్ర పోరాటం,దేశ రాజ్యాంగం, రాజ్యాంగం అమలులోకి తెచ్చిన చరిత్ర ఉందని అంతే కాకుండా జాతివివక్ష వల్ల తాను ఎదుర్కొన్న సమస్యలు భావితరాలకు రావద్దని ఎన్నో సామాజిక ఆర్థిక రాజకీయ పోరాటాలు చేసి జీవిత కాలం ఓటమెరుగని నాయకుడు అని ఆయన స్ఫూర్తితో విధ్యార్థులు, యువకులు, అధికారులు, రాజకీయ నాయకులు ఈ భూమి మీద ఈ సమాజంలో పుట్టినందుకు జీవితం ఎలా సార్ధకత పోందాలో ఆయన చరిత్ర చదివి నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదికారులు, రాజకీయ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో పుణ్యావచనం రక్షాబంధన కార్యక్రమం..



**నిజాంపేట,ఏప్రిల్05(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా శనివారం పుణ్యా వచనం,రక్షాబంధన కార్యక్రమం చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువుల ఆరాధ్య దైవమైనటువంటి సీతారాముల కల్యాణ మహోత్సవం వాడవాడలలో కన్నుల పండుగగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభోపీతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. చల్మెడలో రేపు జరిగే ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఆలయ వైస్ చైర్మన్ అక్క పల్లి రామ్ రెడ్డి, డైరెక్టర్ బాజా రమేష్,ముత్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేదలకు వరం..



**శివంపేట,మార్చి 05(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలో కొంతాన్ పల్లి,దంతాన్ పల్లి, గుండ్లపల్లి గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... సన్నవీయ కార్యక్రమం చరిత్రలో ఎప్పుడు ఎవరు అమలు చేయనటువంటి పథకమని ఈ పథకం పేదలకు వరం లాంటిదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు, రేషన్ డీలర్స్,నాయకులు,యువకులు, సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 05(సూర్యరేఖ)** సామాజిక దళితోద్ధారకుడు, దార్శినికుడు,సంఘ సంస్కర్త,మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బీజేపీ మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,రఘునాథ్ వెరబెల్లి,బీజేపీ నాయకులు పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ...దేశానికి బాబు జాగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ఆనాడు అటల్ బిహారి వాజిపేయి,బాబు జాగ్జీవన్ రామ్ ని ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించారని కానీ దేశంలోని శక్తివంతమైన,గౌరవమైన పదవిలో బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన బాబు జాగ్జీవన్ రామ్ ని ఊహించుకోలేని కాంగ్రెస్ పార్టీ ఆయనను అడ్డుకుందని,లేని పక్షాన దేశానికి తొలి దళిత ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అయ్యుండేవారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడు బాబు జాగ్జీవన్ రామ్ అని అన్నారు.వారి ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, బియ్యాల సతీష్ రావు,అమిరిశెట్టి రాజ్ కుమార్,మంత్రి రామయ్య, రాకేష్ రెన్వ,రెడ్డిమల్ల అశోక్,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 6 ఏప్రిల్ 2025

# సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ కృషి ఆదర్శనీయం





## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఏప్రిల్05(సూర్యరేఖ)** స్వాతంత్ర సమరయోధులు,మాజీ ఉప ప్రధాని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సంఘ సంస్కర్త, రాజకీయవేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలోని ఆయన విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడన్నారు.అతను బాబూజీగా ప్రసిద్ధుడని కొనియాడారు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడన్నారు.



ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలవాలని ఆయన సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గండిపేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, నాయకులు సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి





**కుల వివక్షతను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** స్వాతంత్ర్య సమరయోధునిగా,భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్ర నగర్ బుద్వేల్ చౌరస్తా, అరాంఘర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఉపప్రధానిగా వ్యవహరించాడని గుర్తు చేశారు. అందరూ ఆయనని ఆయన సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ముందుకెళ్లాలన్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన,వర్ణ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు.దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న బాబు జగ్జీవన్ రామ్, అనంతర స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా



కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని టెలికమ్యూనికేషన్స్, వ్యవసాయం, దేశ రక్షణ వంటి శాఖలకు వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.దేశ ఉప ప్రధానిగా సేవలందించిన వారి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.వివక్ష రహిత సమాజం కోసం,సామాజిక న్యాయం కోసం వారి సేవలను గుర్తించిన దేశ ప్రజలు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సమతా దివస్‌గా జరుపుకోవడం,జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు.వారి కార్యాచరణ నేటికీ ఆదర్శనీయమని, అంటరానితనం అనే దురాచారం,కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసిననాడే, డాక్టర్ బాబు రామ్‌కి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గం సర్కిల్ ఉత్సవ కమిటీ సభ్యులు,రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జయరాం, ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య లీడర్లు,స్థానికులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిట్టకోడూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**పరిగి,ఏప్రిల్05(సూర్యరేఖ)** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని మిట్టకోడూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన 5 వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అలీ మాట్లాడుతూ. విద్యార్థులలో అంతర్గతంగా దాగివున్న సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. వీడ్కోలు సమావేశాలు విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు గౌరవము కృతజ్ఞతా భావము,ఒకరినొకరు సహాయం చేసుకునే గుణాలు పెంపొందించబడతాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.పాఠశాలలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.కృష్ణయ్య,ఎన్ నర్సింలు,రాజు, కవిత,శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు,విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కస్తూరి నరేందర్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కస్తూరి నరేందర్ అన్నారు.మణికొండ శివపురి కాలనీ కూడలి వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానికులు,అర్జున్ నిర్వహించిన కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి,రామ కృష్ణారెడ్డి,సీతారాం ధూళిపాళ,సంగం కిరణ్,పురుషోత్తం,లక్ష్మినారాయణ,రవీందర్ రెడ్డి, యాలాల నరేశ్,బుద్దోల్ శ్రీరాములు,కుంభగల్ల ధనరాజ్,అందే లక్ష్మణ్ రావు,బీరప్ప,రాఘవ రెడ్డి, రాజేందర్ గౌడ్,రామసుబ్బారెడ్డి,కిరణ్ యాలాల రాజేంద్ర ప్రసాద్, భానుచందర్,బొడ్డు శ్రీధర్, బాలాజీ, ఇందిరమ్మ, రూపరెడ్డి,విజయ లక్ష్మి, సుమనళిని,శివగంగా తదితరులు పాల్గొన్నారు

## సన్ సిటీ గ్లెన్ డేల్ స్కూల్లో రక్తదాన శిబిరం..



**రాజేంద్రనగర్,ఏప్రిల్05(సూర్యరేఖ)** సన్‌సిటీలో గల గ్లెన్‌డేల్ స్కూల్ ఆధ్వర్యంలో నాయకత్వ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్యం,శాసన వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నరుల గురించి మంత్రికి వివరించారు.అలానే ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మంత్రి సీతక్క,మంత్రి దామోదర రాజ నరసింహ,తలసేమియా వ్యాధిని పసికట్టడానికి గర్భిణి సమయంలో తప్పకుండా టెస్టు చేయవలసిన అవసరాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన విజయ్ గుప్తా,జుబేర్ రజాక్,నరేందర్ బాబు,నదీమ్,విజయ్ పద్మనాభన్ లను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

## మాందాపురంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**అందోల్,ఏప్రిల్05(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మందాపూర్ లో బాబు జగ్జీవన్ రామ్ పేరు పొందిన స్వాతంత్ర సమరయోధుడు సమరయోధుడు సంఘకర్త రాజకీయవేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు అతను బాపూజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటరీలో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహారించాడు.1935లో అంటరాని వారికి సమనవత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసుడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థ స్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించాడన్నారు.1937 లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు.ఆ తర్వాత గ్రామీణ కార్మికుల ఉద్యమాని నిర్వహించినా మహానాయకుడు అని ఆయన సేవలు ఎప్పుడు మరువలేనివని,మాందాపూర్ అనిల్ ముదిరాజ్ వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, బి.రాజు, యం.శివకుమార్,బి.సంగన్న,శ్రీను,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లంపల్లిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అందోల్,ఏప్రిల్15(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ పేరు పొందిన స్వాతంత్ర సమరయోధుడు సమరయోధుడు సంఘ కర్త రాజకీయవేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడని,అతను బాపుజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటరీలో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహారించాడన్నారు. 1935లో అంటరాని వారికి సమనవత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసుడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థ స్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించాడన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి,నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి,బి సిద్దన పాటిల్,అంగన్ వడి టీచర్లు స్వప, మంజుల,ఆశవర్కర్ లలిత,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# వారియర్ లుక్‌లో రష్మిక.. పాటతో ఆకట్టుకున్న విజయ్ దేవరకొండ!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు(ఏప్రిల్ 5)రష్మిక బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ 'రేయి లోలోతుల' రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రష్మిక వారియర్ లుక్ లో గన్, కత్తితో పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. 'రేయి లోలోతుల' పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. 'రేయి లోలోతుల' పాట ఎలా ఉందో చూస్తే – 'రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# క్లీవేజ్ షోతో కళ్ళు చెదరగొడుతున్న దివ్య భారతి



# జూనియర్ ఎన్టీఆర్ నా ఫేవరెట్.. కానీ ఆ విషయంలో భయంగా ఉంది



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. అటు బాలీవుడ్‌లో హృతిక్ రోషన్ 'వార్ 2' మూవీ లోనూ భాగమయ్యాడు. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. జార్జియాలో జరిగిన వార్ 2 ఈవెంట్‌లో హృతిక్ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. హృతిక్ మాట్లాడుతూ.. వార్ సినిమా సీక్వెల్ ఎలా ఉంటుందోనని చాలా భయపడ్డాను. కానీ ఇప్పుడీ సినిమా చూస్తుంటే గర్వంగా ఉంది. మొదటి భాగం కంటే కూడా ఇదే మరింత బాగుంటుంది. జూనియర్ ఎన్టీఆర్ నా ఫేవరెట్ కోస్టార్. తను అద్భుతమైన వ్యక్తి, చాలా తెలివైనవాడు. ఒక పాట మినహా మిగతా షూటింగ్ అంతా పూర్తయింది. ఆ పాటలో ఎన్టీఆర్‌తో కలిసి డ్యాన్స్ చేయాలంటే కాస్త భయంగా ఉంది. తను ఎలాగైనా చేయగలడు. నేను కూడా బాగా డ్యాన్స్ చేస్తానని అనుకుంటున్నాను. మీరు మా సినిమాను తప్పక ఆదరించాలి అని చెప్పుకొచ్చాడు. వార్ 2 విషయానికి వస్తే.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమాను యశ్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీతో తారక్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాడు. హృతిక్ రోషన్ నెక్స్ట్ 'క్రిష్ 4' సినిమా చేయనున్నాడు. ఈ చిత్రంతో అతడు దర్శకుడిగా మారనున్నాడు. '25 ఏళ్ల క్రితం నిన్ను నటుడిగా ప్రవేశపెట్టాను.. మళ్లీ పాతికేళ్ల తర్వాత నిన్ను దర్శకుడిగా పరిచయం చేస్తుండటం సంతోషంగా ఉంది' అని హృతిక్ తండ్రి రాకేశ్ ఇటీవల సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించాడు.




# శ్రీలీలని అచ్చం నా పెళ్లంలాగే ఉన్నావన్న నెటిజన్..

## క్రేజీ రియాక్షన్ ఇచ్చిన ముద్దుగుమ్మ

ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న అందాల ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగులో శ్రీలీలకి మంచి అవకాశాలు వచ్చిన వాటిని ఎందుకో వినియోగించుకోలేకపోయింది. తాను చేసిన ప్రాజెక్ట్‌లు ఒక్కొక్కటిగా గాడి తప్పాయి. ఇటీవల వచ్చిన రాబిన్ హుడ్ చిత్రం కూడా శ్రీలీలకి కలిసి రాలేదు. బాలీవుడ్ ఎంట్రీతో ఇప్పుడు నేషనల్ లెవెల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రం చేస్తుండగా, ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జోరుగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రేమకథా చిత్రం కోసం ఇప్పటికే కొన్ని ఫైర్ లవ్ గ్లింప్స్‌ను విడుదల చేయగా, వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇద్దరి కెమిస్ట్రీపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇక సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో తన అభిమానులతో చిట్ చాట్ చేస్తుంటుంది. ఈ క్రమంతో తాజాగా ఫాలోవర్స్ అడిగిన ఓ పది ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పింది. 'ఎలా ఉన్నావ్?' అని ఓ అభిమాని అడిగితే.. ఇలా ఉన్నాను అంటూ ఓ ఫోటోని పోస్ట్ చేసింది శ్రీలీల. 'మీ ఆరోగ్యం జాగ్రత్త' అని మరో ఫ్యాన్ అంటే.. "నాకు సంబంధించిన ప్రతి విషయాన్ని తనే చూసుకుంటుంది" అంటూ తన తల్లితో దిగిన పిక్ ని షేర్ చేసింది. మరో నెటిజన్.. నాకు పరీక్షలు ఉన్నాయి. ఏమైనా టిప్స్ చెబుతావా అని అడగ్గా.. సోషల్ మీడియాకు దూరంగా ఉండు. ఎక్కువసార్లు రివిజన్ చేసుకో., ప్రీవియస్ ఇయర్స్ పేపర్స్ ప్రాక్టీస్ చేసుకో. అలసిపోతే వీడియోలు చూడు, చాట్ జీపీటీ సాయం తీసుకో అని చెప్పుకొచ్చింది. అవి టిప్స్ కాదు, నాకు బాగా ఉపయోగపడ్డాయని శ్రీలీల పేర్కొంది. ఇదే క్రమంలో మరో నెటిజన్ 'నీ ఫేస్ అచ్చం నా వైఫ్ మాదిరిగా ఉంది' అని కామెంట్ చేయగా.. "ఐడియల్ సిచ్యుయేషన్స్ లో నన్ను భార్యగా చేసుకోండి అని నేనంటాను.. అయ్యో, నేను సరదాగా అన్నాను. మీ భార్యకు నా ప్రేమను తెలియజేయండి అని రిప్లై ఇచ్చింది. ఇక స్కిన్ కేర్ టిప్స్ చెప్పమని అడిగితే.. మొటిమలు రావడం ఈ రోజుల్లో సహజం. కాబట్టి మై లవ్లీ యంగ్ లేడీస్ మీరు వాటి గురించి ఏ మాత్రం దిగులు పడొద్దని పేర్కొంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,